# సమాచార హక్కు చట్టం తొలి ప్రధాన కమిషనర్ ఎవరు?

**ఆగస్టు 14 తరువాయి**




**143. సుంకిరెడ్డి పరిశోధన గురించి కింది వాక్యాలను పరిశీలించండి.**
1. అభ్యుదయ కవిత్వంలో మధ్యతరగతి జీవిత చరిత్ర అనే అంశంపై పరిశోధన చేసి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎంఫిల్ పట్టా పొందారు
2. అస్థిత్వ సాహిత్య వ్యాసాలు తెలుగు కవిత్వం – తాత్విక నేపథ్యం అంశంపై పరిశోధన చేసి ఓయూ నుంచి పీహెచ్‌డీ పట్టా పొందారు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : సి**

**వివరణ** – సుంకిరెడ్డి పరిశోధనా గ్రంథాలు
- ‘అభ్యుదయ కవిత్వంలో మధ్యతరగతి జీవిత చరిత్ర’ అనే అంశంపై పరిశోధన చేసి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎంఫిల్ పట్టాపొందారు. తెలంగాణ సాహిత్య చరిత్ర గనుమ (అస్థిత్వ సాహిత్య వ్యాసాలు)
- తెలుగు కవిత్వం – తాత్విక నేపథ్యం అంశంపై పరిశోధన చేసి ఓయూ నుంచి పీహెచ్‌డీ పట్టా పొందారు
- సంగిశెట్టి శ్రీనివాస్‌తో కలిసి శ్రీకృష్ణ కమిటీ రిపోర్ట్‌ను విశ్లేషిస్తూ శ్రీకృష్ణ కమిటీ పుస్తకాన్ని వెలువరించారు.

**144. సుద్దాల హనుమంతు గురించి కింది వాక్యాలను పరిశీలించండి.**
1. సుద్దాల హనుమంతు వీర తెలంగాణ అనే యక్షగానాన్ని పూర్తిగా రాశాడు
2. ఈయన రచించిన పాటల్లో ఎక్కువగా ప్రాచుర్యం పొందింది – పల్లెటూరి పిలగాడ పసులు గాసే మొనగాడ
3. మా భూమి సినిమాలో పల్లెటూరి పిలగాడ పసులు గాసే మొనగాడ పాట పాడిన గాయని సంధ్య

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1, 2 సరైనవి బి) 2, 3 సరైనవి
సి) 3 సరైనది డి) 1, 2, 3

**జవాబు : బి**

**వివరణ** – సుద్దాల హనుమంతు జనగామ జిల్లా సుద్దాల గ్రామంలో జన్మించారు
- ఇతని రచనలు వెట్టిచాకిరి, భూస్వాము లు, స్వేచ్ఛా సమానత్వం, కమ్యూనిజానికి సంబంధించినవి. తెలంగాణ సాయుధ పోరాటంలో తన పాటల ద్వారా ప్రజలను చైతన్యపరిచిన ప్రజాకవి, కళాకారుడు
- ఈయన రచించిన పాటల్లో ఎక్కువగా ప్రాచుర్యం పొందింది – పల్లెటూరి పిలగాడ పసులు గాసే మొనగాడ. ఈ పాటను మా భూమి చిత్రంలో ఉపయోగించారు . మా భూమి సినిమాలో ఈ పాట పాడిన గాయని పేరు సంధ్య.
- సుద్దాల హనుమంతు వీర తెలంగాణ అనే యక్షగానాన్ని అసంపూర్తిగా రచించగా, ఈయన కుమారుడు సుద్దాల అశోక్ తేజ పూర్తి చేశాడు. ఈయన వెట్టిచాకిరీ విధానమో రైతన్న ఎంతజెప్పినా తీరదో కూలన్న అనే పాట ద్వారా వెట్టిని వ్యతిరేకించాడు

**146. కాళోజి నారాయణరావు గురించి కింది వాక్యాలను పరిశీలించండి.**
1. కాళోజి పుట్టినరోజు సెప్టెంబర్ 9న తెలంగాణ భాష దినోత్సవంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది
2. 2015 నుంచి కాళోజి జయంతి సెప్టెంబర్ 9న కాళోజి నారాయణ రావు అవార్డును తెలంగాణ ప్రభుత్వం ప్రదానం చేస్తుంది
3. కాళోజి నారాయణ రావు అవార్డు మొదటి గ్రహీత అమ్మంగి వేణుగోపాల్

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1, 2 సరైనవి బి) 2, 3 సరైనవి
సి) 3 సరైనది డి) 1, 2, 3

**జవాబు : డి**

**వివరణ** – కాళోజి నారాయణరావు
- 1914, సెప్టెంబర్ 9న కర్ణాటకలోని బీజాపూర్ జిల్లా రత్తిహళ్లీ గ్రామంలో జన్మించాడు.
- ఈయన స్వస్థలం మడికొండ హనుమకొండ జిల్లా.
- పూర్తి పేరు రఘువీర్ నారాయణ లక్ష్మీకాంత్ శ్రీనివాస్ రావు రామ్ రాజా కాళోజి నారాయణ రావు

**బిరుదు – ప్రజాకవి**
- ఇతను తెలంగాణ ఆధునిక కవితా రచనకు ఆద్యునిగా పేరుగాంచారు. 1969 ఉద్యమంపై విషం కక్కుతూ ఆంధ్ర కవులు రాసిన కవితలకు జవాబును దీటైన కవితల ద్వారా వెల్లడించాడు. ఇతను 1960–62లో శాసనమండలి సభ్యునిగా ఉన్నాడు. 1977లో సత్తుపల్లి నియోజకవర్గంలో జలగం వెంగళ్ రావుపై పోటీ చేసి ఓడిపోయాడు. ఇతను ఆంధ్ర సారస్వత పరిషత్ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరు. ఇతను తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షునిగా కూడా పనిచేశారు
- కాళోజి నారాయణ రావు శత జయంతి సంవత్సరం 2014 సందర్భంగా, కాళోజి పుట్టినరోజు సెప్టెంబర్ 9న తెలంగాణ భాషా దినోత్సవంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. 2015 నుంచి కాళోజి జయంతి (సెప్టెంబర్ 9) రోజున కాళోజి నారాయణరావు వార్డును తెలంగాణ ప్రభుత్వం ప్రదానం చేస్తుంది. సాహిత్య రంగంలో ఎనలేని కృషి చేసిన వారికి ఈ అవార్డును ప్రదానం చేస్తారు. ఈ అవార్డు మొదటి గ్రహీత అమ్మంగి వేణుగోపాల్
- కాళోజీ పేరు మీద ఆరోగ్య విశ్వవిద్యాలయాన్ని కాకతీయ మెడికల్ కాలేజీలో ఏర్పాటు చేశారు.

**గ్రూప్స్ ప్రత్యేకం**
**ఉద్యమ చరిత్ర**

**147. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ తొలి చైర్మన్ – సీహెచ్ మోహన్ రావు
2. కాలుష్య అప్పిలేట్ అథారిటీ తొలి చైర్మన్ – జస్టిస్ సీవీ రాములు
3. సమాచార హక్కుల చట్టం తొలి ప్రధాన కమిషనర్ – ప్రభాకర్ రెడ్డి
4. సైన్స్ అకాడమీ తొలి అధ్యక్షుడు – ఆర్ సుభాష్‌రెడ్డి

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1, 2 సరైనవి బి) 2, 3 సరైనవి
సి) 3 సరైనది డి) 1, 2, 3, 4

**జవాబు : బి**

**వివరణ** – న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ ▶▶ తొలిచైర్మన్ – ఆర్ సుభాష్ రెడ్డి
- కాలుష్య అప్పిలేట్ అథారిటీ తొలి చైర్మన్ – జస్టిస్ సీవీ రాములు
- సమాచార హక్కుల చట్టం తొలి ప్రధాన కమిషనర్ – ప్రభాకర్ రెడ్డి
- సైన్స్ అకాడమీ తొలి అధ్యక్షుడు – సీహెచ్ మోహన్ రావు

**148. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. తొలి అడ్వకేట్ జనరల్ ప్రొ. తుమ్మల పాపిరెడ్డి
2. అదనపు తొలి అడ్వకేట్ జనరల్ – జే రామచంద్రరావు
3. ఉన్నత విద్యామండలి తొలి చైర్మన్ – కే రామకృష్ణా రెడ్డి
4. తొలి అంబాసిడర్ – సానియామీర్జా

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1, 2 సరైనవి బి) 2, 4 సరైనవి
సి) 3 సరైనది డి) 1, 2, 3, 4

**జవాబు : బి**

**వివరణ** – తొలి అడ్వకేట్ జనరల్ – కే రామకృష్ణారెడ్డి
- అదనపు తొలి అడ్వకేట్ జనరల్ – జే రామచంద్రరావు
- ఉన్నత విద్యామండలి తొలి చైర్మన్ – ప్రొ. తుమ్మల పాపిరెడ్డి
- తొలి అంబాసిడర్ – సానియా మీర్జా

**149. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. తొలి టీఎస్‌పీఎస్సీ చైర్మన్ – ఘంటా చక్రపాణి
2. తొలి జల సంరక్షణ వేదిక చైర్మన్ – కె జానారెడ్డి
3. తొలి శాసనసభకు ప్రొటెం స్పీకర్ – వీ ప్రకాశ్
4. తొలి ఎన్నికల కమిషనర్ – వీ నాగిరెడ్డి

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1, 2 సరైనవి బి) 1, 4 సరైనవి
సి) 3 సరైనది డి) 1, 2, 3, 4

**జవాబు : బి**

**వివరణ** –
- తొలి టీఎస్‌పీఎస్సీ చైర్మన్ – ఘంటా చక్రపాణి
- తొలి జల సంరక్షణ వేదిక చైర్మన్ – వీ ప్రకాశ్
- తొలి శాసనసభకు ప్రొటెం స్పీకర్ – కె. జానారెడ్డి
- తొలి ఎన్నికల కమిషనర్ – వి. నాగిరెడ్డి

**150. కింది వాటిని జతపరచండి.**
ఎ. తొలి శాసనసభ ప్రతిపక్షనేత — 1. కే జానారెడ్డి
బి. తొలి శాసనమండలి చైర్మన్ — 2. ఎన్ విద్యాసాగర్
సి. తొలి శాసనమండలి డిప్యూటీ చైర్మన్ — 3. కే స్వామిగౌడ్
డి. తొలి శాసనమండలి ప్రతిపక్షనేత — 4. డీ శ్రీనివాస్

ఎ) ఎ–1, బి–2, సి–3, డి–4
బి) ఎ–4, బి–2, సి–3, డి–1
సి) ఎ–3, బి–2, సి–1, డి–4
డి) ఎ–1, బి–3, సి–2, డి–4

**జవాబు : డి**

**వివరణ** : తొలి శాసనసభ ప్రతిపక్షనేత – కే జానారెడ్డి
బి. తొలి శాసనమండలి చైర్మన్ – కే స్వామిగౌడ్
సి. తొలి శాసనమండలి డిప్యూటీ చైర్మన్ – ఎన్ విద్యాసాగర్
డి. తొలి శాసనమండలి ప్రతిపక్షనేత – డీ శ్రీనివాస్

**145. జతపరచండి.**

| | |
|---|---|
| ఎ. మా ఊరి ముచ్చట్లు | 1. 1950–70 నాటి తెలంగాణ సంస్కృతిని తెలియజేసింది |
| బి. ఎచ్చమ్మ కథలు | 2. 1930 – 40 గ్రామీణ సంస్కృతిని తెలియజేసింది |
| సి. ధర్మశాల | 3. 1970–80 నాటికి తెలంగాణ సమాజంలో వచ్చిన మార్పులను తెలియజేసింది |
| డి. ఎదుర్కోలు | 4. పెళ్లిలోని ఎదుర్కోలు సంప్రదాయం గురించి తెలియజేస్తుంది |

ఎ) ఎ–1, బి–2, సి–3, డి–4 బి) ఎ–2, బి–1, సి–3, డి–4
సి) ఎ–3, బి–2, సి–1, డి–4 డి) ఎ–4, బి–2, సి–3, డి–1

**జవాబు : బి**

**వివరణ** : రచనలు
- మా ఊరి ముచ్చట్లు (1973) : 1930 – 40 గ్రామీణ సంస్కృతిని తెలియజేసింది
- ఎచ్చమ్మ కథలు (2000) 1950–70 నాటి తెలంగాణ సంస్కృతిని తెలియజేసింది
- ధర్మశాల : 1970–80 నాటికి తెలంగాణ సమాజంలో వచ్చిన మార్పులను తెలియజేసింది
- ఎదుర్కోలు : పెళ్లిలోని ఎదుర్కోలు సంప్రదాయం గురించి తెలియజేస్తుంది

**దొమ్మటి తిరుపతి**
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్



**విద్య, ఉద్యోగ సమాచారం**

**ఐఎంయూలో...**
ఇండియన్ మారిటైం యూనివర్సిటీ (ఐఎంయూ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- మొత్తం ఖాళీలు: 27
- పోస్టులు: అసిస్టెంట్, అసిస్టెంట్ (ఫైనాన్స్)
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఆగస్టు 30
- వెబ్‌సైట్: https://www.imu.edu.in

**సాహిత్య అకాడమీలో..**
న్యూఢిల్లీలోని సాహిత్య అకాడమీలో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- మొత్తం ఖాళీలు: 12
- పోస్టులు: డిప్యూటీ సెక్రటరీ, రీజినల్ సెక్రటరీ, పబ్లికేషన్ అసిస్టెంట్, ప్రోగ్రామ్ అసిస్టెంట్, స్టెనోగ్రాఫర్, జూనియర్ క్లర్క్ తదితరాలు
- దరఖాస్తు: ఆఫ్‌లైన్‌లో
- చివరితేదీ: సెప్టెంబర్ 15
- వెబ్‌సైట్: https://sahitya-akademi.gov.in

**ఐకార్‌లో..**
ఐకార్-నేషనల్ మీట్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- మొత్తం ఖాళీలు: 8
- పోస్టులు: యంగ్ ప్రొఫెషనల్, జేఆర్ఎఫ్, ప్రాజెక్ట్ అసిస్టెంట్
- విభాగాలు: అకౌంట్స్, ఎన్ఎంఆర్ఐ తదితరాలు
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- ఇంటర్వ్యూ తేదీ: ఆగస్టు 28
- వెబ్‌సైట్: https://nrcmeat.icar.gov.in

**ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్**

పోటీ పరీక్షల ప్రత్యేకం
- గ్రూప్స్ : ఉద్యమ చరిత్ర, జాగ్రఫీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# భారత్‌లో అచ్చు యంత్రాన్ని ప్రవేశపెట్టిన యూరోపియన్ దేశం?

**ఆగస్టు 8 తరువాయి**

**32. కింది వాటిలో సరికాని వాక్యాలను గుర్తించండి.**
1. ఐరోపా దేశాలు ప్రధానంగా సుగంధ ద్రవ్యాలు, పట్టు, విలువైన రాళ్లు, కాలికోస్ మొదలైన వాటి కోసం భారతదేశంతో వర్తకం చేసేవారు
2. 1453లో ముస్లింలు కాన్‌స్టాంటినోపుల్‌ను ఆక్రమించడం వల్ల ఐరోపా దేశాలకు తూర్పు, పడమర దేశాలతో వర్తక, వ్యాపారాలు నిలిచిపోయాయి. దాంతో గత్యంతరం లేక ఈ దేశాలు భారతదేశానికి సముద్ర మార్గాలను కనుగొనడానికి ప్రయత్నాలు మొదలుపెట్టారు.
3. 1498లో పోర్చుగీస్ నావికుడు కొలంబస్ భారతదేశం ఉనికిని కనుగొన్నాడు

ఎ) 1 బి) 2
సి) 3 డి) 1, 2

**33. వాస్కోడిగామా భారతదేశాన్ని కనుగొనడానికి బయలుదేరిన నౌకపేరు?**
ఎ) శాన్‌గాబ్రియెల్ బి) గ్రేట్ వారియర్
సి) బ్రేవ్ శాంతా డి) సేక్రెడ్ శాంతా

**34. వాస్కోడిగామా రెండోసారి భారతదేశానికి ఎప్పుడు వచ్చాడు?**
ఎ) 1500 బి) 1502
సి) 1602 డి) 1524

**35. నలి నీటి విధానాన్ని రద్దు చేసిన పోర్చుగీస్ గవర్నర్ ఎవరు?**
ఎ) ఫ్రాన్సిస్ డి అల్మిడా
బి) న్యునోడా కున్హా
సి) అల్ఫాన్సో డి అల్బూకర్క్
డి) మార్టిన్ అల్ఫాన్సో డిసౌజా

**36. వాస్కోడిగామా రెండోసారి భారత్ వచ్చినప్పుడు తనతోపాటు ఎస్టవోడగామా అనే వ్యక్తిని తీసుకువచ్చాడు. అతడు వాస్కోడిగామాకు ఏమవుతాడు?**
ఎ) స్నేహితుడు బి) కుమారుడు
సి) సేవకుడు డి) సోదరుడు

**37. వాస్కోడిగామా మలేరియాతో ఎక్కడ, ఎప్పుడు మరణించాడు?**
ఎ) కొచ్చిన్ – 1524, డిసెంబర్ 24
బి) గోవా – 1504, డిసెంబర్ 24
సి) ముంబయి – 1514, డిసెంబర్ 24
డి) కాలికట్ – 1518, డిసెంబర్ 24

**38. యూరోపియన్లు – భారత్ వచ్చిన సంవత్సరాలను సరిగా జతచేయండి.**
1. డచ్ — ఎ. 1668
2. బ్రిటిష్ — బి. 1620
3. డానిష్ — సి. 1608
4. ఫ్రెంచ్ — డి. 1605

ఎ) 1–సి, 2–డి, 3–ఎ, 4–బి
బి) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
సి) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
డి) 1–బి, 2–ఎ, 3–డి, 4–సి

**39. వాస్కోడిగామా రెండోసారి భారత్ వచ్చినప్పుడు ఢిల్లీ సుల్తాన్ ఎవరు?**
ఎ) బహలాల్ లోడి
బి) అల్లాఉద్దీన్ ఆలం షా
సి) సికిందర్ లోడి
డి) ఇబ్రహీం లోడి


**40. ఆఫ్రికా అగ్రానికి ‘తుఫానుల అగ్రం’ (కేప్ ఆఫ్ స్టామ్స్) అని పేరు పెట్టిన నావికుడు?**
ఎ) వాస్కోడిగామా బి) కొలంబస్
సి) ఇన్‌ఫాంటే హెన్రీ
డి) బార్టోలోమ్యు డాయజ్

**41. కింది వాటిలో సరైన వాక్యాలను గుర్తించండి.**
1. కొలంబస్ అనే నావికుడు భారతదేశానికి సముద్ర మార్గాన్ని కనుగొనడానికి ప్రయత్నించి అట్లాంటిక్ మహాసముద్రంలో పశ్చిమ దిక్కుగా ప్రయాణించి కరేబియన్ దీవులకు చేరాడు. ఈ దీవులనే ఇండియాగా భావించి వాటికి వెస్టిండీస్ అని పేరు పెట్టారు.
2. తర్వాత అమెరిగోవెస్పూచీ అనే నావికుడు కొలంబస్ కనుగొన్న దీవులకు చేరి అది ఇండియా కాదని నిర్ధారించాడు. దీంతో అతని పేరుపై ఆ దీవులకు అమెరికా అని పేరు వచ్చింది.
3. పై ఇద్దరు నావికులు కూడా పోర్చుగీస్ వారు కాదు. ఇటలీకి చెందిన నావికులు

ఎ) 1, 2, 3 బి) 1
సి) 2 డి) 3

**42. 1505లో కన్నూర్ వద్ద సెయింట్ ఏంజెలో కోటను నిర్మించిన పోర్చుగీస్ గవర్నర్ జనరల్ ఎవరు?**
ఎ) న్యునోదా కున్హా
బి) ఆల్ఫాన్సో డి అల్బుకర్క్
సి) ఫ్రాన్సిస్కో డీ అల్మేడా
డి) మార్టిన్ ఆల్ఫాన్సో డిసౌజా

**43. ఆంధ్ర ప్రాంతంలోకి యూరోపియన్ల రాక వరుస క్రమాన్ని గుర్తించండి.**
ఎ) డచ్ – బ్రిటిష్ – ఫ్రెంచ్ – పోర్చుగీస్
బి) పోర్చుగీస్ – ఫ్రెంచ్ – బ్రిటిష్ – డచ్
సి) ఫ్రెంచ్ – పోర్చుగీస్ – డచ్ – బ్రిటిష్
డి) బ్రిటిష్ – డచ్ – పోర్చుగీస్ – ఫ్రెంచ్




**44. భారత్‌లో యూరోపియన్లు నిర్మించిన కోటలను సరిగా జతచేయండి.**
1. బ్రిటిష్ — ఎ. సెయింట్ లూయిస్ కోట (పుదుచ్చేరి)
2. పోర్చుగీస్ — బి. జెల్‌డ్రియా ఫోర్ట్ (పులికాట్)
3. ఫ్రెంచ్ — సి. సెయింట్ జార్జ్ కోట (మద్రాస్)
4. డచ్ — డి. సెయింట్ ఏంజెలో కోట (కన్నూర్)

ఎ) 1–సి, 2–డి, 3–ఎ, 4–బి
బి) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
సి) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
డి) 1–బి, 2–ఎ, 3–డి, 4–సి

**45. ఆఫ్రికాలోని తుఫాను అగ్రానికి కేప్ ఆఫ్ గుడ్ హోప్ అని పేరు పెట్టింది ?**
ఎ) రెండో జాన్ ఫిలిప్
బి) వాస్కోడిగామా
సి) బార్టిలోమ్యూ డాయజ్
డి) ఎవరూ కాదు

**46. నీలి నీటి విధానం ముఖ్య ఉద్దేశం ఏమిటి?**
ఎ) మత్స్య సంపదను ఎగుమతి చేయడం
బి) సముద్రమార్గాలను అభివృద్ధి చేయడం
సి) సముద్రంపై ఆధిపత్యం సాధనకు వ్యూహం
డి) నీలి మందు ఎగుమతి విధానం

**47. కింది వ్యక్తులను వారికి సంబంధించిన అంశంతో జతచేయండి.**
1. సెయింట్ ఫ్రాన్సిస్ జేవియర్ — ఎ. కన్నూర్ వద్ద కోట నిర్మించాడు
2. అల్ఫాన్సో డీ అల్బుకర్క్ — బి. రాజధానిని కొచ్చిన్ నుంచి గోవాకు మార్చాడు
3. న్యునోదా కున్హా — సి. భారత్‌లో పోర్చుగీస్ రాజ్య నిర్మాత
4. ఫ్రాన్సిస్కో డీ అల్మేడా — డి. క్రైస్తవ మత ప్రచారకుడు

ఎ) 1–సి, 2–డి, 3–ఎ, 4–బి
బి) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
సి) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
డి) 1–బి, 2–ఎ, 3–డి, 4–సి

**48. భారత్ నుంచి డచ్ వారి ప్రధాన (ఎగుమతి) వర్తక వస్తువు?**
ఎ) తోలు వస్తువులు బి) పట్టు వస్తువులు
సి) టీ పొడి డి) సూరేకారం

**49. డచ్ వారికి మచిలీపట్నంలో వర్తక స్థావరానికి అనుమతి ఇచ్చిన కుతుబ్‌షాహీ పాలకుడు ఎవరు?**
ఎ) మహ్మద్ కులీ కుతుబ్ షా
బి) ఇబ్రహీం కుతుబ్ షా
సి) అబ్దుల్లా కుతుబ్ షా
డి) ఎవరూ కాదు

**50. సముద్ర మార్గాలను కనుగొనడానికి భౌగోళిక పరిశోధనలకు నావికులను ప్రోత్సహించిన పోర్చుగల్ పాలకుడు ఎవరు?**
ఎ) 2వ జాన్ బి) 4వ హెన్రీ
సి) కాన్‌స్టాంటైన్ డి) 3వ జాన్

**51. కింది వాటిలో సరైన వాక్యాలను గుర్తించండి.**
1. అరబ్ వర్తకులను భారత పశ్చిమ తీరంలో వర్తకం చేయనివ్వద్దని కాలికట్ రాజు కొలంబస్ కోరాడు
2. సముద్ర వ్యాపారంలో మొదటిసారి లైసెన్స్ విధానాన్ని ప్రవేశపెట్టింది పోర్చుగీస్
3. ఆంధ్రదేశంలో వర్తక స్థావరం ఏర్పాటుకు కుతుబ్‌షాహీ పాలకుడు అబ్దుల్లా కుతుబ్‌షా అనుమతి ఇచ్చాడు

ఎ) 1 బి) 2
సి) 1, 2, 3 డి) 3

**52. భారత్‌లో అచ్చు యంత్రాన్ని ప్రవేశపెట్టిన యూరోపియన్ దేశం?**
ఎ) పోర్చుగీస్ బి) ఫ్రెంచ్
సి) డచ్ డి) బ్రిటన్

**53. 1661లో పోర్చుగీస్ యువరాణి క్యాథరిన్ బ్రెగెంజా, బ్రిటిష్ రాకుమారుడు 2వ చార్లెస్‌లకు వివాహం జరిగింది. ఈ సమయంలో పోర్చుగీస్ వారు చారెస్‌కు కట్నంగా ఇచ్చిన నగరం?**
ఎ) కొచ్చిన్ బి) గోవా
సి) మద్రాస్ డి) బొంబాయి

**54. పోర్చుగీస్ మత ప్రచారకుడు సెయింట్ ఫ్రాన్సిస్ జేవియర్ పార్థివ దేహం నేటికి భారత్‌లోని బామ్ జీసస్ బ్యాసిలిక చర్చిలో భద్రపరిచి ఉంది. ఈ చర్చి ఎక్కడ ఉంది?**
ఎ) బొంబాయి బి) గోవా
సి) పాండిచ్చేరి డి) కొచ్చిన్

**55. 1759లో జరిగిన చిన్సురా లేదా బడేరా యుద్ధం ఎవరి మధ్య జరిగింది?**
ఎ) డచ్, బ్రిటిష్
బి) పోర్చుగీస్, బ్రిటిష్
సి) ఫ్రెంచ్, బ్రిటిష్
డి) డెన్మార్క్, ఫ్రెంచ్

**56. ఐరోపా దేశాలు భారత్‌లో వాటి ప్రధాన వర్తక స్థావరాలను జతపరచండి.**
1. పోర్చుగీస్ — ఎ. కొచ్చిన్
2. డచ్ — బి. పులికాట్
3. ఫ్రెంచ్ — సి. పాండిచ్చేరి
4. డానిష్ — డి. సేరంపూర్

ఎ) 1–సి, 2–డి, 3–ఎ, 4–బి
బి) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
సి) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
డి) 1–బి, 2–ఎ, 3–డి, 4–సి

**57. డెన్మార్క్ భారతదేశంలో ఉంటూ ఏ దేశంతో వ్యాపారం నిర్వహించింది?**
ఎ) చైనా బి) అమెరికా
సి) రష్యా డి) బర్మా

**58. భారత్‌లో డచ్ ఆధిపత్యాన్ని నిర్మూలించిన పోటీ యూరోపియన్ దేశం ఏది?**
ఎ) ఫ్రాన్స్ బి) డెన్మార్క్
సి) పోర్చుగీస్ డి) బ్రిటిష్

**59. బ్రిటిష్ వారి ఈస్ట్ ఇండియా కంపెనీకి ఉన్న మరోపేరు?**
ఎ) బ్రిటిష్ యునైటెడ్ ఈస్ట్ ఇండియా కంపెనీ
బి) మర్చంట్ ఆఫ్ అడ్వెంచర్స్/జాన్ కంపెనీ
సి) ఈస్ట్ ఇండియా బిజినెస్ కంపెనీ
డి) బ్రిటిష్ మర్చంట్స్ కార్పొరేషన్

**60. భారత్‌లో బ్రిటిష్ వారు ఈస్ట్ ఇండియా కంపెనీని స్థాపించిన సమయంలో మొఘల్ చక్రవర్తి ఎవరు?**
ఎ) షాజహాన్ బి) జహంగీర్
సి) అక్బర్ డి) బాబర్

**61. భారత్‌లో యూరోపియన్ గవర్నర్ జనరల్‌ను వారి దేశాలతో జతచేయండి.**
1. డూప్లే — ఎ. డచ్
2. మార్టిన్ అల్ఫాన్సో డిసౌజా — బి. బ్రిటన్
3. పీటర్ బోత్ — సి. ఫ్రాన్స్
4. బార్నెట్ — డి. పోర్చుగల్

ఎ) 1–సి, 2–డి, 3–ఎ, 4–బి
బి) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
సి) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
డి) 1–బి, 2–ఎ, 3–డి, 4–సి

**62. 1579లో భారతదేశానికి మొదట వచ్చిన ఆంగ్లేయుడు ఎవరు?**
ఎ) ఫాదర్ థామస్ స్టీవెన్స్
బి) ఫ్రాన్సిస్ డ్రేక్
సి) జేమ్స్ లంకాస్టర్
డి) విలియం హాకిన్స్

**63. ఇంగ్లండ్‌లో నల్లబంగారంగా పేరు పొంది భారత్ నుంచి ఎగుమతి అయిన సరుకు?**
ఎ) రాక్షస బొగ్గు బి) మిరియాలు
సి) బ్లాక్ గ్రానైట్ డి) ముడ పత్తి

**64. బ్రిటిష్ వారు భారత్‌లో వర్తక స్థావరాల కోసం జరిపిన నౌకాయనాలు, వాటి సారథుల పేర్లు జతచేయండి.**
1. మొదటి నౌకాయానం — ఎ. హెన్రీ మిడిల్‌టన్
2. రెండో నౌకాయానం — బి. జేమ్స్ లంకాస్టర్
3. మూడో నౌకాయానం — సి. కెప్టెన్ హిప్పన్స్
4. నాల్గవ నౌకాయానం — డి. కెప్టెన్ విలియం హాకిన్స్

ఎ) 1–సి, 2–డి, 3–ఎ, 4–బి
బి) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
సి) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
డి) 1–బి, 2–ఎ, 3–డి, 4–సి

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 32. సి | 33. ఎ | 34. బి | 35. సి |
| 36. డి | 37. ఎ | 38.బి | 39. సి |
| 40. డి | 41. ఎ | 42. సి | 43. ఎ |
| 44. ఎ | 45. ఎ | 46. సి | 47. బి |
| 48. డి | 49. ఎ | 50. బి | 51. సి |
| 52. ఎ | 53. డి | 54. బి | 55. ఎ |
| 56. సి | 57. ఎ | 58. డి | 59. బి |
| 60. సి | 61. ఎ | 62. ఎ | 63. బి |
| 64. డి | | | |

**కళ్యాణ్ గౌడ్**
**ఏకేఆర్ స్టడీ సర్కిల్,**
**వికారాబాద్**